## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే**

వర్ధన్నపేట, అక్టోబర్ 1 : ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రం, దేశంలో మంచి ప్రభుత్వం ఏర్పడి సుపరిపాలన అందుతుందని అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే అన్నారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా భారత ఎన్నికల సంఘం స్వీప్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట తహసీల్ కార్యాలయంలో 80ఏళ్లు దాటిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్‌సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆర్ఐ కృష్ణస్వామి, ఓటర్లు, వృద్ధులు పాల్గొన్నారు.

**ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం**

పర్వతగిరి/రాయపర్తి : పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో పలువురు సీనియర్ సిటిజన్లు ఉసిరికపల్లి నర్సయ్య, కుడికాల దూడయ్య, నాగెల్లి ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించారు. వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పుట్ట స్వామి, గటిక స్వామి పాల్గొన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లు, వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గారె నర్సయ్య, బూత్ స్థాయి అధికారులు ఆకారపు శశిరేఖ, వీద చంద్రకళ, అయిత కృష్ణవేణి, గారె కవిత, అయిత విజయరాణి, కారుపోతుల రాంచంద్రయ్య, సీనియర్ సిటిజన్స్ ఉబ్బని పిచ్చయ్య, దున్నపోతుల ఎల్లయ్య, ప్రమీల పాల్గొన్నారు.

## రాణాకు చేరిన బీజేపీ టికెట్ల పంచాయితీ

- **పశ్చిమ టికెట్ విషయంలో రాకేశ్‌రెడ్డి, రావు పద్మ నడుమ కోల్డ్‌వార్**
- **బీజేపీ నాయకుడు రేవంత్‌పై కేసు నమోదు**

సుబేదారి, అక్టోబర్ 1 : బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి ప్రధాన అనుచరుడు కాజీపేటకు చెందిన సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. బీజేపీ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకు సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న హనుమకొండ చైతన్యపురికి చెందిన తోపుచర్ల మధుసూదన్‌కు, బానోత్ రేవంత్ రెండు రోజుల క్రితం ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడి, వాట్సాప్‌లో వాయిస్ మెసెజ్‌లు పోస్ట్ చేయడంతో మధుసూదన్ ఆదివారం సుబేదారి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రేవంత్‌పై 507,509 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ షుకూర్ తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పార్టీ టికెట్ విషయంలో రాకేశ్‌రెడ్డి, రావు పద్మ మధ్య నువ్వా నేనా అనే విధంగా కోల్డ్‌వార్ నడుస్తుంది. ఇది అనుచరులకు చేరుకుని అసభ్యకరంగా తిట్టుకోవడం, సోషల్‌మీడియాలో పోస్ట్‌లు చేసుకునే స్థాయికి చేరుకుంది.

## ‘కనిష్క’లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి, అక్టోబర్ 1 : ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని కనిష్క మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ గోలి వెంకట్ అన్నారు. భీమారంలోని కనిష్క మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం చింతగట్టు క్యాంపులోని ఎంటీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సాంకృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ నరిగె కుమార్, డైరెక్టర్ గోవర్ధన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గౌడగర్జన సభకు తరలిన గీత కార్మికులు

రాయపర్తి, అక్టోబర్ 1 : హనుమకొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర గౌడ సంఘం నేతృత్వంలో నిర్వహించిన గౌడ గర్జన బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గౌడన్నలు గౌడ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పెదగాని వరప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల కేంద్రంలో గీత కార్మికులు చేగొండ ప్రసాద్‌గౌడ్, బొమ్మెర వెంకన్న, శ్రీనివాస్, మల్లయ్య, గాజుల కరుణాకర్, పెదగాని సంపత్, బూరుగు రాజేశ్వర్, నవీన్‌గౌడ్, రవిగౌడ్, సందీప్, కప్పల చంద్రమౌళి, సతీశ్, యాకన్న, అభిషేక్, శ్రీకాంత్, రాజేశ్, చేగొండ సాయిగౌడ్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- **అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే**
- **వర్ధన్నపేటలో స్వచ్ఛతా హీ సేవా**



వర్ధన్నపేటలో స్వచ్ఛతా హీ సేవ ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

వర్ధన్నపేట, అక్టోబర్ 1 : గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, గ్రామాల్లో ఆదివారం శ్రమదానం చేపట్టారు. వర్ధన్నపేట పట్టణంలో అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అధికారులు, సిబ్బంది, ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రం చేశారు. అలాగే మండలంలోని కట్ర్యాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి పాల్గొని గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులతో కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, కమిషనర్ జోనా, కౌన్సిలర్లు రాజమణి, రవీందర్, రామకృష్ణ, సుధీర్, సుజాత, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎల్లాపూర్‌లో స్వచ్ఛతీ హీ సేవ కార్యక్రమం..**

హసన్‌పర్తి : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్‌లో ఆదివారం కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణీరాజునాయక్ శ్రమదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దోమల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు శంకర్, నాయకులు రాజు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

**మెట్టుగుట్ట వద్ద..**

మడికొండ : మడికొండలోని మెట్టుగుట్ట వద్ద ఉన్న ప్రకృతి చికిత్సాలయంలో డాక్టర్ చిలువేరు సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. చికిత్సాలయంలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ..**

ఐనవోలు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటరమణతో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, వీవోఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు, నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సర్పంచ్ కుమారస్వామి, ఉపసర్పంచ్ సతీశ్, ఏపీవో నక్క కుమారస్వామి, ఈసీ ప్రదీప్, ఏపీఎం రాజ్‌కుమార్, కార్యదర్శి కిశోర్, సీసీలు మోహన్‌బాబు, ఎల్లయ్య, శంకరయ్య, వీవోఏలు పూల, అనిత, నిర్మల, రజిత, నాయకులు పాల్గొన్నారు.

## అరూరి రమేశ్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి

**బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ విశాల్**


వాహన స్టిక్కర్లను పంపిణీ చేస్తున్న సోషల్ మీడియా కన్వీనర్ విశాల్

పర్వతగిరి, అక్టోబర్ 1 : వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా ఉమ్మడి జిల్లా కన్వీనర్ అరూరి విశాల్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా మండల స్థాయి సమావేశం బీఆర్ఎస్ సోషల్ మీడియా నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ అరూరి గెలుపు కోసం యువత, సోషల్ మీడియా సభ్యులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో ప్రజలకు అందిన పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పనులను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం వాహన స్టిక్కర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా నాయకులు వినయ్, మండల సీనియర్ నాయకుడు కర్మిల్ల దుర్గారావు, యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, బీఆర్ఎస్ నాయకులు బూర శ్యాంగౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల మధు, జంగిలి యాకయ్య, గబ్బెట నరేశ్, రాపాక శేఖర్, గ్రామాల సోషల్ మీడియా అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందలో అ‘పూర్వ’ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వర్ధన్నపేట, అక్టోబర్ 1 : మండలంలోని ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1975–76 విద్యా సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. వారంతా ఒక్కచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఒకరి యోగక్షేమాలు, కుటుంబాల వివరాలను తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## విమానాశ్రయానికి సూపర్ లగ్జరీ సర్వీస్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: ఆర్టీసీ ప్రయాణికుల కోసం భూపాలపల్లి నుంచి హనుమకొండ మీదుగా రాజీవ్‌గాంధీ విమానాశ్రయం, శంషాబాద్‌కు కొత్త సూపర్ లగ్జరీ సర్వీసు ప్రారంభించినట్లు ఆర్టీసీ ఆర్ఎం జే శ్రీలత తెలిపారు. ఈ సర్వీసు భూపాలపల్లి నుంచి ఉదయం 5గంటలకు బయలుదేరి హనుమకొండకు 6.30 గంటలకు చేరుకుంటుందని, హనుమకొండ బస్టాండ్ నుంచి 7గంటలకు బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి 10:25 గంటలకు చేరుకుంటుందన్నారు. హనుమకొండ నుంచి విమానాశ్రయానికి రూ.530,భూపాలపల్లి నుంచి విమానాశ్రయానికి ప్రయాణచార్జి రూ.640గా నిర్ణయించినట్లు చెప్పారు.

## పరకాల సభకు తరలిన ముదిరాజ్‌లు

రాయపర్తి, అక్టోబర్ 1 : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ (మెపా) రాష్ట్ర కమిటీ సారథ్యంలో ఆదివారం పరకాల పట్టణంలో నిర్వహించిన ముదిరాజ్‌ల సింహగర్జన సభకు మండల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. మండల కేంద్రంలో మెపా మండల అధ్యక్షుడు సోడెపు శ్రీనివాస్, ముదిరాజ్‌ల సంక్షేమ సంఘం రాయపర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవ్వ యాకయ్యల ఆధ్వర్యంలో మైలారంలో మెపా జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము ప్రభాకర్ ఆధ్వర్యంలో ముదిరాజ్‌లు పరకాలకు వెళ్లారు. పరకాల సభకు తరలి వెళ్లిన వారిలో ముదిరాజ్ సంఘ ప్రతినిధులు ముద్రబోయిన పెద్ద భిక్షపతి, సోడెపు యాకయ్య, ముద్రబోయిన కుమారస్వామి, చిన్న భిక్షపతి, సోడెపు ఉప్పలయ్య, ముద్రబోయిన నరేశ్, ప్రశాంత్‌కుమార్, కుక్కల చంద్రయ్య, మహేశ్, కుక్కల ఎల్లయ్య, సోడెపు ఎల్లేశం, ముద్రబోయిన ఎల్లయ్య, సోమయ్య, వెంకటేశం, మారయ్య, అఖిల్‌కుమార్, అజయ్, నర్సయ్య పాల్గొన్నారు.

## సుందరయ్యనగర్‌లో ఈద్ మిలాద్ ఉన్‌నబి వేడుకలు


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

కాశీబుగ్గ, అక్టోబర్ 1 : నగరంలోని 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ఆదివారం ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని మహాన్నదానం చేశారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పండుగను జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సులోచన, డివిజన్ ప్రధాన కార్యదర్శి గండ్రాతి భాస్కర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగబోయిన మాధవి, కేతిరి రాజశేఖర్, సలీం, రాజు, ఆజామ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సుధాకర్‌రావు పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 1 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ చైర్మన్ డా.నెమరుగొమ్ముల సుధాకర్‌రావు పర్యటించారు. తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు జినుగు బుచ్చిరెడ్డి వృద్ధాప్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సుధాకర్‌రెడ్డి ఎంపీపీ అనిమిరెడ్డితో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తూరు గ్రామానికి చెందిన రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మందాడి సుదర్శన్‌రెడ్డి తండ్రి మందాడి సోమిరెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ రంగు కుమార్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, సర్పంచులు గజవెల్లి అనంత ప్రసాద్, కందికట్ల స్వామి, మహ్మద్ నయీం, గబ్బెట బాబు, పూస మధు, గజవెల్లి రామశేఖర్, ఎల్లస్వామి, వశపాక కుమారస్వామి, యాకయ్య, దోకురు దేవేందర్, దొంతరబోయిన యాదగిరి, యాదవరెడ్డి, దేవేందర్, పాలెపు శ్రీనివాస్‌రావు, నాళ్లం శంకరయ్య, చిప్ప శ్రీనివాస్, శ్యాం సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.


బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సుధాకర్‌రావు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 1 : మండలంలోని జేతురాంతండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోత్ జాంలీ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు బీఆర్ఎస్ మండల శ్రేణులతో కలిసి జాంలీ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ నేతావత్ కిషన్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, గుగులోత్ రవినాయక్, సోక్లానాయక్, భద్రూనాయక్, రవినాయక్, యాకూబ్‌నాయక్, సుక్యానాయక్ ఉన్నారు.